# 2 రాజులు 19వ అధ్యాయము

1 హిజ్కియా విని తన బట్టలు చింపుకొని గోనెపట్ట కట్టుకొని యెహోవా మందిరమునకు పోయి 2 గృహ
నిర్వాహకుడగు ఎల్యాకీమును, శాస్త్రిషెబ్నాను, యాజకులలో పెద్దలను, ఆమోజు కుమారుడును ప్రవక్తయునైన
యెషయాయొద్దకు పంపెను. 3 వీరు గోనెపట్ట కట్టుకొని అతనియొద్దకు అతనితో ఇట్లనిరి – హిజ్కియా
సెలవిచ్చునదేమనగా – ఈ దినము శ్రమయు శిక్షయు దూషణయు గల దినము; పిల్లలు పుట్టవచ్చిరి గాని
కనుటకు శక్తి చాలదు. 4 జీవముగల దేవుని దూషించుటకై అష్షూరు రాజైన తన యజమానుని చేత పంపబడిన
రబ్షాకే పలికిన మాటలన్నియు నీ దేవుడైన యెహోవా ఒకవేళ ఆలకించి, నీ దేవుడైన యెహోవాకు వినబడియున్న
ఆ మాటలనుబట్టి ఆయన అష్షూరురాజును గద్దించునేమో కాబట్టి నిలిచిన శేషము కొరకు నీవు హెచ్చుగా ప్రార్థన
చేయుము. 5 రాజైన హిజ్కియా సేవకులు యెషయాయొద్దకు రాగా 6 యెషయా వారితో ఇట్లనెను – మీ
యజమానునికి ఈ మాట తెలియజేయుడి – యెహోవా సెలవిచ్చునదేమనగా – అష్షూరురాజు పనివారు నన్ను
దూషింపగా నీవు విని మాటలకు భయపడవద్దు. 7 అతనిలో ఒక యాత్మను నేను పుట్టింతును, అతడు వదంతి
విని తన దేశమునకు వెళ్లిపోవును; తన దేశమందు కత్తిచేత అతని కూలచేయుదును. 8 అష్షూరురాజు లాకీషు
పట్టణమును విడిచి వెళ్లి లిబ్నామీద యుద్ధము చేయుచుండగా రబ్షాకే పోయి అతని కలిసికొనెను. 9 అంతట
కూషురాజైన తిర్హాకా తనమీద యుద్ధము చేయుటకు వచ్చెనని అష్షూరురాజునకు వినబడినప్పుడు, అతడు ఇంకొకసారి
హిజ్కియాయొద్దకు దూతలను పంపి యీలాగు ఆజ్ఞ ఇచ్చెను. 10 యూదారాజగు హిజ్కియాతో ఈలాగు చెప్పుడి
– యెరూషలేము అష్షూరురాజుచేతికి అప్పగింపబడదని చెప్పి నీవు నమ్ముకొనియున్న నీ దేవునిచేత మోసపోకుము. 11
ఇదిగో అష్షూరు రాజులు సకల దేశములను బొత్తిగా నశింపజేసిన సంగతి నీకు వినబడినది గదా నీవు మాత్రము
తప్పించుకొందువా? 12 నా పితరులు నిర్మూలము చేసిన గోజానువారు గాని హారాను వారుగాని, రెజెపులుగాని,
తెలశ్శారులో నుండిన ఏదెనీయులుగాని తమ దేవతల సహాయమువలన తప్పించుకొనిరా? 13 హమాతు రాజు
ఏమాయెను? అర్పాదురాజును సెపర్వయీము హేన ఇవ్వా అను పట్టణముల రాజులును ఏమైరి? 14 హిజ్కియా
దూతల చేతిలో నుండి ఆ ఉత్తరము తీసికొని చదివి, యెహోవా మందిరములోనికి పోయి యెహోవా సన్నిధిని
దాని విప్పి పరచి 15 యెహోవా సన్నిధిని ఇట్లని ప్రార్థనచేసెను – యెహోవా, కెరూబుల మధ్యను నివసించుచున్న
ఇశ్రాయేలీయుల దేవా, భూమ్యాకాశములను కలుగజేసిన అద్వితీయ దేవా, నీవు లోకమందున్న సకల రాజ్యములకు
దేవుడవైయున్నావు. 16 యెహోవా, చెవియొగ్గి ఆలకింపుము; యెహోవా, కన్నులు తెరచి దృష్టించుము; జీవముగల
దేవుడనైన నిన్ను దూషించుటకై సన్హెరీబు పంపినవాని మాటలను చెవినిబెట్టుము. 17 యెహోవా, అష్షూరురాజులు
ఆ జనములను వారి దేశములను పాడుచేసి18 వారి దేవతలను అగ్నిలో వేసినది నిజమే. ఆ రాజ్యముల దేవతలు
నిజమైన దేవుండ్లు కాక మనుష్యులచేత చేయబడిన కఱ్ఱలు రాళ్లే గనుక వారు వారిని నిర్మూలము చేసిరి. 19
యెహోవా మా దేవా; లోకమందున్న సమస్త జనులు నీవే నిజముగా అద్వితీయ దేవుడవైన యెహోవావని
తెలిసికొనునట్లుగా అతని చేతిలో నుండి మమ్మును రక్షించుము. 20 అంతట ఆమోజు కుమారుడైన యెషయా
హిజ్కియా యొద్దకు ఈ వర్తమానము పంపెను – ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చునదేమనగా –

అష్షూరు రాజైన సన్హెరీబు విషయ మందు నీవు నా యెదుట చేసిన ప్రార్థన నేను అంగీకరించియున్నాను. 21
అతనిగూర్చి యెహోవా సెలవిచ్చుమాట యేదనగా – సీయోను కుమారియైన కన్యక నిన్ను దూషణ చేయుచున్నది;
నిన్ను అపహాస్యము చేయుచున్నది; యెరూషలేము కుమారి నిన్ను చూచి తల ఊచుచున్నది. 22 నీవు ఎవనిని
తిరస్కరించితివి? ఎవనిని దూషించితివి? నీవు గర్వించి యెవనిని భయపెట్టితివి? ఇశ్రాయేలీయుల పరిశుద్ధ
దేవునినే గదా23 నీ దూతలచేత యెహోవాను తిరస్కరించి పలికించిన మాటలు ఇవేగదా. – నా రథముల
సముదాయముతో నేను పర్వత శిఖరములకునులెబానోను పార్శ్వములకును ఎక్కియున్నాను. ఎత్తుగల దాని
దేవదారువృక్షములనుశ్రేష్ఠమైన సరళవృక్షములను నరికివేసియున్నానుదాని దూరపు సరిహద్దులలో
సత్రములలోనికినికర్మెలు ఫలవంతములగు క్షేత్రమైన అడవిలోనికిని ప్రవేశించియున్నాను. 24 నేను త్రవ్వి పరుల
నీళ్లు పానము చేసియున్నానునా అరకాలిచేత నేను దిట్టమైన స్థలముల నదుల నన్నిటిని ఎండిపో జేసియున్నాను. 25
నేనే పూర్వమందే దీని కలుగజేసితిననియుపురాతనకాలమందే దీని నిర్ణయించితిననియు నీకు
వినబడలేదా?ప్రాకారములుగల పట్టణములను నీవు పాడు దిబ్బలుగా చేయుట నా వలననే సంభవించినది. 26
కాబట్టి వాటి కాపురస్థులు బలహీనులై జడిసిరివిభ్రాంతినొంది పొలములోని గడ్డివలెనుకాడవేయని చేలవలెను
అయిరి. 27 నీవు కూర్చుండుటయు బయలు వెళ్లుటయులోపలికి వచ్చుటయు నామీద వేయు రంకెలును నాకు
తెలిసేయున్నవి28 నామీద నీవు వేయురంకెలునునీవు చేసిన కలహమును నా చెవులలో జొచ్చెను
గనుక నా గాలమును నీ ముక్కునకు తగిలించెదను. నా కళ్లెము నీ నోటిలో పెట్టి నిన్ను మళ్లించెదను. నీవు వచ్చిన
మార్గముననే నిన్ను మళ్లించెదను. 29 మరియు యెషయా చెప్పినదేమనగా – హిజ్కియా, నీకిదే సూచనయగును.
ఈ సంవత్సరమందు దానంతట అదే పండు ధాన్యమును, రెండవ సంవత్సరమందు దానినుండి కలుగు ధాన్యమును
మీరు భుజింతురు, మూడవ సంవత్సరమున మీరు విత్తనము విత్తి చేలు కోయుదురు; ద్రాక్షతోటలు నాటి
వాటిఫలము అనుభ వించుదురు. 30 యూదా వంశములో తప్పించుకొనిన శేషము ఇంకను క్రిందికి వేరు తన్ని
మీదికి ఎదిగి ఫలించును. 31 శేషించువారు యెరూషలేములో నుండి బయలుదేరుదురు; తప్పించు కొనినవారు
సీయోను కొండలోనుండి బయలుదేరుదురు, సైన్యముల కధిపతియగు యెహోవా ఆసక్తి దీని నెరవేర్చును. 32
కాబట్టి అష్షూరు రాజునుగూర్చి యెహోవా సెలవిచ్చునదేమనగా – అతడు ఈ పట్టణములోనికి రాడు; దానిమీద
ఒక బాణమైన ప్రయోగింపడు; ఒక కేడెమునైన దానికి కనుపరచడు; దానియెదుట ముట్టడిదిబ్బ కట్టడు. 33 ఈ
పట్టణములోపలికి రాక తాను వచ్చిన మార్గముననే అతడు తిరిగిపోవును; ఇదే యెహోవా వాక్కు. 34 నా
నిమిత్తమును నా సేవకుడైన దావీదు నిమిత్తమును నేను ఈ పట్టణమును కాపాడి రక్షించుదును. 35 ఆ రాత్రియే
యెహోవా దూత బయలుదేరి అష్షూరు వారి దండుపేటలో జొచ్చి లక్ష యెనుబది యయిదు వేలమందిని హతము
చేసెను. ఉదయమున జనులులేచి చూడగా వారందరును మృతకళేబరములై యుండిరి. 36 అష్షూరురాజైన సన్హెరీబు
తిరిగిపోయి నీనెవె పట్టణమునకు వచ్చి నివసించిన తరువాత 37 అతడు నిస్రోకు అను తన దేవత మందిరమందు
మ్రొక్కుచుండగా అతని కుమారులైన అద్రెమ్మెలెకును షరెజెరును ఖడ్గముతో అతని చంపి అరారాతు దేశములోనికి
తప్పించుకొని పోయిరి; అప్పుడు అతని కుమారుడైన ఏసర్హద్దోను అతనికి మారుగా రాజాయెను.

# 2 Kings 19

*Hezekiah receives an answer of peace.*

1 And it came to pass, when king Hezekiah heard it, that he rent his clothes, and covered himself with sackcloth, and went into the house of the LORD.

2 And he sent Eliakim, which was over the household, and Shebna the scribe, and the elders of the priests, covered with sackcloth, to Isaiah the prophet the son of Amoz.

3 And they said unto him, Thus saith Hezekiah, This day is a day of trouble, and of rebuke, and blasphemy; for the children are come to the birth, and there is not strength to bring forth.

4 It may be the LORD thy God will hear all the words of Rabshakeh, whom the king of Assyria his master hath sent to reproach the living God; and will reprove the words which the LORD thy God hath heard: wherefore lift up thy prayer for the remnant that are left.

5 So the servants of king Hezekiah came to Isaiah.

6 And Isaiah said unto them, Thus shall ye say to your master, Thus saith the LORD, Be not afraid of the words which thou hast heard, with which the servants of the king of Assyria have blasphemed me.

7 Behold, I will send a blast upon him, and he shall hear a rumour, and shall return to his own land; and I will cause him to fall by the sword in his own land.

*Sennacherib's letter.*

8 So Rabshakeh returned, and found the king of Assyria warring against Libnah: for he had heard that he was departed from Lachish.

9 And when he heard say of Tirhakah king of Ethiopia, Behold, he is come out to fight against thee: he sent messengers again unto Hezekiah, saying,

10 Thus shall ye speak to Hezekiah king of Judah, saying, Let not thy God in whom thou trustest deceive thee, saying, Jerusalem shall not be delivered into the hand of the king of Assyria.

11 Behold, thou hast heard what the kings of Assyria have done to all lands, by destroying them utterly: and shalt thou be delivered?

12 Have the gods of the nations delivered them which my fathers have destroyed; as Gozan, and Haran, and Rezeph, and the children of Eden which were in Thelasar?

13 Where is the king of Hamath, and the king of Arpad, and the king of the city of Sepharvaim, of Hena, and Ivah?

[14]And Hezekiah received the letter of the hand of the messengers, and read it: and Hezekiah went up into the house of the LORD, and spread it before the LORD.

[15]And Hezekiah prayed before the LORD, and said, O LORD God of Israel, which dwellest between the cherubims, thou art the God, even thou alone, of all the kingdoms of the earth; thou hast made heaven and earth.

[16]LORD, bow down thine ear, and hear: open, LORD, thine eyes, and see: and hear the words of Sennacherib, which hath sent him to reproach the living God.

[17]Of a truth, LORD, the kings of Assyria have destroyed the nations and their lands,

[18]And have cast their gods into the fire: for they were no gods, but the work of men's hands, wood and stone: therefore they have destroyed them.

[19]Now therefore, O LORD our God, I beseech thee, save thou us out of his hand, that all the kingdoms of the earth may know that thou art the LORD God, even thou only.

*His fall is prophesied.*

[20]Then Isaiah the son of Amoz sent to Hezekiah, saying, Thus saith the LORD God of Israel, That which thou hast prayed to me against Sennacherib king of Assyria I have heard.

[21]This is the word that the LORD hath spoken concerning him; The virgin the daughter of Zion hath despised thee, and laughed thee to scorn; the daughter of Jerusalem hath shaken her head at thee.

[22]Whom hast thou reproached and blasphemed? and against whom hast thou exalted thy voice, and lifted up thine eyes on high? even against the Holy One of Israel.

[23]By thy messengers thou hast reproached the LORD, and hast said, With the multitude of my chariots I am come up to the height of the mountains, to the sides of Lebanon, and will cut down the tall cedar trees thereof, and the choice fir trees thereof: and I will enter into the lodgings of his borders, and into the forest of his Carmel.

[24]I have digged and drunk strange waters, and with the sole of my feet have I dried up all the rivers of besieged places.

[25]Hast thou not heard long ago how I have done it, and of ancient times that I have formed it? now have I brought it to pass, that thou shouldest be to lay waste fenced cities into ruinous heaps.

[26]Therefore their inhabitants were of small power, they were dismayed and confounded; they were as the grass of the field, and as the green herb, as the grass on the house tops, and as corn blasted before it be grown up.

[27]But I know thy abode, and thy going out, and thy coming in, and thy rage against me.

[28]Because thy rage against me and thy tumult is come up into mine ears, therefore I will put my hook in thy nose, and my bridle in thy lips, and I will turn thee back by the way by which thou camest.

[29]And this shall be a sign unto thee, Ye shall eat this year such things as grow of themselves, and in the second year that which springeth of the same; and in the third year sow ye, and reap, and plant vineyards, and eat the fruits thereof.

[30]And the remnant that is escaped of the house of Judah shall yet again take root downward, and bear fruit upward.

[31]For out of Jerusalem shall go forth a remnant, and they that escape out of mount Zion: the zeal of the LORD of hosts shall do this.

[32]Therefore thus saith the LORD concerning the king of Assyria, He shall not come into this city, nor shoot an arrow there, nor come before it with shield, nor cast a bank against it.

[33]By the way that he came, by the same shall he return, and shall not come into this city, saith the LORD.

[34]For I will defend this city, to save it, for mine own sake, and for my servant David's sake.

*The Assyrian army destroyed, Sennacherib slain.*

[35]And it came to pass that night, that the angel of the LORD went out, and smote in the camp of the Assyrians an hundred fourscore and five thousand: and when they arose early in the morning, behold, they were all dead corpses.

[36]So Sennacherib king of Assyria departed, and went and returned, and dwelt at Nineveh.

[37]And it came to pass, as he was worshipping in the house of Nisroch his god, that Adrammelech and Sharezer his sons smote him with the sword: and they escaped into the land of Armenia. And Esarhaddon his son reigned in his stead.